
ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

ఎడిటర్; నాగేంద్ర సంపుటి : 01 ı సంచిక : 243 ı హైదరాబాద్ 10-12 - 2024 పేజీలు : 4 ı వెల రూ.6/-



## చంద్రబాబు కేబినెట్ లో
# నాగ బాబు

అమరావతి : ఏపి కేబినెట్ లో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సోదరుడు నాగ బాబు చేరనున్నారు. ఈ మేరకు చంద్రబాబు నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. సమీకరణాలు కారణంగా రాజ్యసభ కు నాగ బాబు ను పంపలేక పోయారు. దీంతో నాగబాబు ను చంద్రబాబు తన మంత్రి వర్గం లోకి తీసుకోవాలని నిర్ణయించారు. దీనిపై అధికారిక ప్రకటన ఈ వారం లో విడుదల కావచ్చని సమాచారం. -మిగతా2లో



# వచ్చే వారం సీఎం పోలవరం పర్యటన..

అమరావతి, ఆంధ్రప్రభ:రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు వచ్చే వారం పోలవరంలో పర్యటించనున్నట్టు రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. విజయవాడలోని తన క్యాంప్ కార్యాలయంలో సోమవారం ఆయన జలవనరుల శాఖ ఉన్నతాధికారులతో పాటు ప్రాజెక్ట్ కాంట్రాక్ట్ ఏజెన్సీ ప్రతినిధులతో సమావేశమై సీఎం పర్యటన సందర్భంగా చేయాల్సిన ఏర్పాట్లపై చర్చించారు.



# విశాఖ పోర్టులో 480 మెట్రిక్ టన్నులరేషన్ బియ్యం సీజ్

విశాఖపట్నం : ఏపీ పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ విశాఖ పోర్టులో నేడు ఆకస్మిక తనిఖీలు చేశారు. వైజాగ్ పోర్టు బియ్యం స్మగ్లింగ్ కు గేట్ వే గా మారిందనే ఆరోపణలు ఉన్నాయి. నేపథ్యంలో మంత్రి నాదెండ్ల పోర్టులో ఆకస్మిక తనిఖీలు చేశారు. ఈ అకస్మిక తనిఖీల్లో బియ్యం అక్రమ రవాణ బాగోతం వెలుగుచూసింది. కంటైనర్ ఫ్రైట్ స్టేషన్ లో ఎగుమతికి సిద్ధంగా ఉంచిన బియ్యంను సీజ్ చేశారు.



# డిప్యూటీ సీఎం పవన్‌కు బెదిరింపు కాల్స్.. నిందితుడ్ని గుర్తించిన పోలీసులు

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ను చంపేస్తామంటూ వచ్చిన బెదిరింపు కాల్స్ నేపథ్యంలో రంగంలోకి దిగిన పోలీసులు కొన్ని గంటల్లోనే దుండగుడిని గుర్తించారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పేషీకి బెదిరింపు కాల్స్ రాగా, కేసు నమోదు చేసి బెదిరింపు కాల్స్ వచ్చిన నెంబర్ ఆధారంగా దర్యాప్తు ముమ్మరం చేశారు.

# బీజేపీ తీర్థం పుచ్చుకున్న ఆర్.కృష్ణయ్య..

విజయవాడ: ఆంధ్రప్రదేశ్ నుంచి బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్యను రాజ్యసభకు పంపించేందుకు బీజేపీ అధిష్ఠానం నిర్ణయించింది.





# విశాఖ డెయిరీలో సభా సంఘం విచారణ..

# విశాఖ డెయిరీలో సభా సంఘం విచారణ..

విశాఖపట్టణం, : విశాఖ డెయిరీ కార్యకలాపాలు, ఆర్థిక వ్యవహారాలపై వచ్చిన ఆరోపణల నేపథ్యంలో విచారణ చేసే నిమిత్తం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసన సభ ఇటీవల నియమించిన సభా సంఘం సోమవారం తొలిసారి విశాఖపట్టణంలో పర్యటించింది.

సభా సంఘం ఛైర్మన్ జ్యోతుల నెహ్రూ, సభ్యులు బొండా ఉమామహేశ్వరరావు, వెలగపూడి రామకృష్ణబాబు, పల్లా శ్రీనివాసరావు, గౌతు శిరీష, ఆర్.వి.ఎస్.కె.కె. రంగారావు (బేబీ నాయన), దాట్ల సుబ్బరాజు (బుచ్చిబాబు)లు ముందుగా విశాఖ డెయిరీ ఛైర్మన్ ఛాంబర్లో ఆ సంస్థ ఎండీ ఎస్.వి. రమణ, పలువురు డైరెక్టర్లతో భేటీ అయ్యారు.

వివిధ అంశాలపై ఆరా తీశారు. సొసైటీగా ఉన్న సంస్థ మాక్స్(మ్యూచువల్ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటీ)గా తర్వాత కంపెనీగా ఎలా మారిందనే కోణంలో పూర్తి సమావేశం జరగ్గా ఆ సంస్థ ఎండీను విచారించారు. పలు అంశాలపై వివరాలను అడిగి తెలుసుకున్నారు.

ట్రస్టులు ఎన్ని పెట్టారు. వాటిని ఎలా నిర్వహిస్తున్నారు. వాటికి ఆదాయం ఎలా వస్తుంది అనే కోణంలో పలు ప్రశ్నలు సంధించారు. ఆసుపత్రి నిర్వహణ ప్రక్రియ ఎలా ఉంది. రైతులకు ఎన్ని బెడ్లు కేటాయించారు. వారి చికిత్సకు అందించే సాయం ఎంత మొత్తం ఉంటుంది. రైతులకు భీమా, బోనస్ చెల్లింపులు ఎలా ఉంటున్నాయి అనే అంశాలపై ఆరా తీశారు.

ఉద్యోగుల నియామకం, జీత భత్యాలు, ప్రమోషన్లు తదితర అంశాలను సభ్యులు అడిగారు. పాల సేకరణ ధర, బయట మార్కెట్లో డెయిరీ ఉత్పత్తుల విక్రయ విధానం, టెండర్లు, కాంట్రాక్టు విధానం గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం విశాఖ డెయిరీ ప్లాంటును సభా



సంఘం ఛైర్మన్, సభ్యులు సందర్శించారు.

అక్కడ పరిస్థితులను గమనించారు. పాల నుంచి ఉత్పత్తయ్యే వివిధ రకాల ప్రోడక్టులను పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడి సమావేశంలో చర్చించిన విషయాలను వెల్లడించారు. తర్వాత తమ ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలని కోరుతూ విశాఖ డెయిరీ కాంట్రాక్టు కార్మికుల దీక్షా శిబిరాన్ని సందర్శించి వారితో మాట్లాడారు.

జిల్లా కలెక్టర్ సమక్షంలో అధికారులతో సమావేశం

విశాఖ డెయిరీ సందర్శన అనంతరం సభా సంఘం స్థానిక కలెక్టరేట్ మీటింగు హాలులో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ సమక్షంలో వివిధ విభాగాల జిల్లా అధికారులతో భేటీ అయ్యింది. డెయిరీ నిర్వహణలో భాగస్వామ్యం కలిగిన ఆయా శాఖల అధికారులను సభ్యులు పలు వివరాలను అడిగి తెలుసుకున్నారు.

సొసైటీ నుంచి కంపెనీ వరకు మారిన క్రమంలో డెయిరీ యాజమాన్యం అనుసరించిన నిబంధనలు, ఇప్పటి వరకు ఉన్న కోర్టు కేసులు, వాటి తాజా పరిస్థితి గురించి ఆరా తీశారు. భూములు, ట్రస్టులు, ఆసుపత్రి, ఐస్ క్రీం ప్లాంట్ల నిర్వహణ, డెయిరీ ఛైర్మన్ తాలూక బంధువులు, కుటుంబ సభ్యుల జోక్యంపై సమావేశానికి విచ్చేసిన ఎండీని ప్రశ్నించారు.

కోర్టు కేసులు ఏమైనా ఉన్నాయా.. వాటి తాజా పరిస్థితి ఎంటని అడగ్గా ఎండీ సరైన సమాధానం చెప్పకపోవటంతో కలెక్టర్ జోక్యం చేసుకొని డెయిరీ నిర్వహణకు సంబంధించిన అన్ని రకాల డాక్యుమెంట్లను, ఆడిట్ రిపోర్టులను, కోర్టు కేసుల వివరాలను సభా సంఘానికి సమర్పించాలని ఎండీని ఆదేశించారు.

సభా సంఘం పర్యటనలో, సమావేశాల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీ జనరల్ సెక్రటరీ సూర్యదేవర ప్రసన్న కుమార్, డిప్యూటీ సెక్రటరీ రాజ్ కుమార్, డీఆర్వో బీహెచ్ భవానీ శంకర్, ఆర్డీవోలు సంగీత్ మాధుర్, ఎస్.డి.సి. జయరామ్, కోఆపరేటివ్ అధికారి ప్రవీణ, కార్మిక శాఖ ఉప కమిషనర్ సునీత ఇతర అధికారులు పాల్గొన్నారు.

## విశాఖ పోర్టులో 480 మెట్రిక్ టన్నుల రేషన్ బియ్యం సీజ్

విశాఖపట్నం : ఏపీ పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ విశాఖ పోర్టులో నేడు ఆకస్మిక తనిఖీలు చేశారు. వైజాగ్ పోర్టు బియ్యం స్మగ్లింగ్ కు గేట్ వే గా మారిందనే ఆరోపణలు ఉన్నాయి.

నేపథ్యంలో మంత్రి నాదెండ్ల పోర్టులో ఆకస్మిక తనిఖీలు చేశారు. ఈ అకస్మిక తనిఖీల్లో బియ్యం అక్రమ రవాణ బాగోతం వెలుగుచూసింది. కంటైనర్ ఫ్రైట్ స్టేషన్ లో ఎగుమతికి సిద్ధంగా ఉంచిన బియ్యంను సీజ్ చేశారు.

రాయపూర్ కు చెందిన ఎ జి ఎస్ ఫుడ్స్ పేరుతో కన్ సైన్ మెంట్ ఉంది. 480 మెట్రిక్ టన్నుల సివిల్ సప్లైస్ బియ్యంను ప్రత్యేక బృందాలు సీజ్ చేశాయి.

కాకినాడ పోర్టులో నిఘా పెరగడంతో బియ్యం అక్రమ రవాణకు గత రెండు నెలలుగా విశాఖ పోర్ట్ ను ఎంచుకున్నట్లు గుర్తించారు.

'గత మూడేళ్లలో కాకినాడ పోర్టు నుంచి కోటి 38లక్షల మెట్రిక్ టన్నుల రేషన్ బియ్యం అక్రమ రవాణ అయ్యింది. విశాఖ నుంచి 36 వేల మెట్రిక్ టన్నులు అక్రమ రవాణ జరగగా.. దాని విలువ రూ.12 వేల కోట్లుగా గుర్తించాం. కాకినాడ పోర్టుపై నిర్బంధం పెరగడంతో ఇక్కడ నుంచి రెండు నెలల్లో 70 వేల మెట్రిక్ టన్నుల బియ్యం విదేశాలకు తరలిపోయింది. చెడిపోయిన బియ్యం అక్రమ రవాణ చేయడం వల్ల దేశానికి చెడ్డపేరు వస్తోంది" అని మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు

## బీజేపీ తీర్థం పుచ్చుకున్న ఆర్.కృష్ణయ్య.. ఆఫర్ మామూలుగా లేదుగా..


విజయవాడ: ఆంధ్రప్రదేశ్ నుంచి బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్యను రాజ్యసభకు పంపించేందుకు బీజేపీ అధిష్ఠానం నిర్ణయించింది. ఈ మేరకు ఆయన పేరును ఖరారు చేస్తూ ప్రకటన విడుదల చేసింది. ఈ మేరకు విజయవాడలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయానికి ఆర్.కృష్ణయ్య చేరుకున్నారు. అక్కడ పార్టీ నేతల సమక్షంలో బీజేపీ తీర్థం పుచ్చుకున్నారు. అనంతరం మంగళవారం రోజు వేయనున్న నామినేషన్ పత్రాలపై పలు సంతకాలు చేశారు. ముందుగా రాష్ట్ర కార్యాలయానికి వచ్చిన ఆయనకు బీజేపీ మైనారిటీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు షేక్ బాజీ, ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి, పార్టీ శ్రేణులు స్వాగతం పలికారు.

అనంతరం బీజేపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ జనరల్ సెక్రటరీ మధుకర్తో ఆర్.కృష్ణయ్య సమావేశం అయ్యారు. ఆయన సమక్షంలో పార్టీ సభ్యత్వం కృష్ణయ్య స్వీకరించారు. సభ్యత్వానికి సంబంధించిన రశీదును ఆయనకు మధుకర్ అందజేశారు. అనంతరం రేపు వేసే నామినేషన్ పత్రాలపై సంతకాలు చేశారు. కాగా, వైసీపీ హయాంలో ఆర్.కృష్ణయ్య రాజ్యసభకు ఎంపీగా వెళ్లారు. పదవీకాలం ఇంకా నాలుగేళ్లు ఉండగానే ఆయన రాజీమానా చేశారు. దీంతో బేజేపీ తమ పార్టీ తరఫున ఆయన్ను రాజ్యసభకు పంపేందుకు ఏర్పాట్లు చేస్తోంది. ఏపీలో మొత్తం మూడు రాజ్యసభ స్థానాలు ఖాళీ అవ్వగా.. పొత్తులో భాగంగా రెండు టీడీపీ, ఒకటి బీజేపీ వచ్చాయి. అయితే టీడీపీ నుంచి బీద మస్తాన్ రావు, సానా సతీశ్ను రాజ్యసభకు పంపేందుకు అధిష్ఠానం నిర్ణయించింది.

ఈ సందర్భంగా తన సేవలు గుర్తించి అవకాశం కల్పించిన బీజేపీ అధిష్ఠానానికి ఆర్.కృష్ణయ్య కృతజ్ఞతలు తెలియజేశారు. బీసీలు, పేదలు, బీదల అభ్యన్నతి కోసం ఏళ్లుగా తాను కృషి చేస్తున్నట్లు చెప్పారు. తన కృషిని గుర్తించి బీజేపీ అధిష్ఠానం, ప్రధాని మోదీ, కేంద్రమంత్రి అమిత్ షా, పార్టీ పెద్దలు తనను రాజ్యసభకు పంపించాలని నిర్ణయించడం చాలా సంతోషంగా ఉందని ఆయన చెప్పుకొచ్చారు. రాజ్యసభకు వెళ్లినా నిరంతరం బీసీల అభివృద్ధి దిశగా పనిచేస్తానని ఆయన చెప్పారు. పార్టీ ఏ బాధ్యతలు అప్పగించినా చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు వెల్లడించారు.

కాగా, ఆర్.కృష్ణయ్య అనేక బీసీ ఉద్యమాలకు నాయకత్వం వహించారు. 2014 అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ తరఫున హైదరాబాద్ ఎల్బీనగర్ నియోజకవర్గం నుంచి పోటీ చేసి విజయం కేతనం ఎగరవేశారు. ఆ తర్వాత అనేక ఉద్యమాలు నడిపి గత వైసీపీ హయాంలో రాజ్యసభకు వెళ్లారు. గత ఎన్నికల్లో వైసీపీ ఓటమి పాలు కావడంతో రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేశారు. ఈసారి బీజేపీ తరఫున ఆర్.కృష్ణయ్య రాజ్యసభకు వెళ్లనున్నారు.

# బీద కు మరో చాన్స్ :పెద్దల సభకు సానా సతీష్



అమరావతి .టిడిపి రాజ్యసభ సభ్యులుగా పోటీ చేసే అభ్యర్థుల పేర్లను తెలుగు దేశం పార్టీ ప్రకటించింది. రాజ్య సభ స్థానానికి రాజీనామా చేసి వైసిపి నుంచి టీడీపీ లోకి చేరిన బీద మస్తాన్ రావు మరోసారి అవకాశం ఇచ్చారు చంద్రబాబు. ఇక కాకినాడ లోకసభ సీటు ఆశించి సమీకరణ లతో జన సేన అభ్యర్థికి దక్కడం తో డీలపడిన సానా సతీష్ ను పెద్దల సభకు పంపనున్నారు. ఈ మేరకు ఈ ఇద్దరు పేర్లను ఖరారు చేస్తూ టీడీపీ ఒక ప్రకటన విడుదల చేసింది. ఇక మూడో సీటు బీజేపీ. కి కేటాయించగా ఆర్ కృష్ణయ్య ను ఆ పార్టీ బరిలోకి దింపింది.

రేపు ముగ్గురు అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేయనున్నారు. ఇక రాజ్య సభ సీటు ఆశించిన పవన్ సోదరుడిని ఏపీ కేబినెట్ లోకి తీసుకోనున్నారు. చంద్ర బాబు మంత్రి వర్గం లో ఒకే ఒక స్థానం ఖాళీ ఉండగా ఆ బెర్త్ ను జనసేనకు ఇవ్వాలని నిర్ణయించారు చంద్ర బాబు.

## డిప్యూటీ సీఎం పవన్‌కు బెదిరింపు కాల్స్.. నిందితుడ్ని గుర్తించిన పోలీసులు

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ను చంపేస్తామంటూ వచ్చిన బెదిరింపు కాల్స్ నేపథ్యంలో%ౌ% రంగంలోకి దిగిన పోలీసులు కొన్ని గంటల్లోనే దుండగుడిని గుర్తించారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పేషీకి బెదిరింపు కాల్స్ రాగా, కేసు నమోదు చేసి బెదిరింపు కాల్స్ వచ్చిన నెంబర్ ఆధారంగా దర్యాప్తు ముమ్మరం చేశారు.

బెజవాడ బందరు రోడ్డు నుంచి పేషీకి కాల్స్ వచ్చినట్లు ప్రాథమికంగా గుర్తించిన పోలీసులు.. బందరు రోడ్డులోని ఇందిరాగాంధీ స్టేడియం దగ్గర నుంచి కాల్ వచ్చినట్లు పోలీసులు గుర్తించారు.

ఈ క్రమంలో బెదిరింపులకు పాల్పడిన వ్యక్తి విజయవాడ లబ్బీపేటకు చెందిన నూకా మల్లికార్జునరావుగా పోలీసులు గుర్తించారు. ఇప్పటికే అగంతకుడిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్టు తెలుస్తోంది.

%కాగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పేషీకి వచ్చిన బెదిరింపు కాల్స్ కి కారణమైన ఫోన్ నెంబర్, గత రెండు రోజుల క్రితం హెూం మంత్రి వంగలపూడి అనితకు కూడా అదే నెంబర్ ద్వారా బెదిరింపు కాల్ వచ్చినట్లు అధికారులు తెలుపుతున్నారు. పవన్ కళ్యాణ్ కు హెూంమంత్రికి ఒకే నెంబర్ నుండి బెదిరింపు కాల్ రావడంతో స్వయంగా డీజీపీ రంగంలోకి దిగి దర్యాప్తు వేగవంతం చేశారు.

## వచ్చే వారం సీఎం పోలవరం పర్యటన..

అమరావతి, ఆంధ్రప్రభ:రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు వచ్చే వారం పోలవరంలో పర్యటించనున్నట్టు రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. విజయవాడలోని తన క్యాంప్ కార్యాలయంలో సోమవారం ఆయన జలవనరుల శాఖ ఉన్నతాధికారులతో పాటు ప్రాజెక్ట్ కాంట్రాక్ట్ ఏజెన్సీ ప్రతినిధులతో సమావేశమై సీఎం పర్యటన సందర్భంగా చేయాల్సిన ఏర్పాట్లపై చర్చించారు.

పోలవరం పర్యటన సందర్భంగా సీఎం ప్రాజెక్ట్ నిర్మాణానికి సంబంధించి -టైం షెడ్యూల్ ను కూడా విడుదల చేయనున్నట్టు ఈ సందర్భంగా వెల్లడించారు. జనవరి నుంచి డయా ఫ్రం వాల్ పనులు ప్రారంభం కానున్నాయి. డయాఫ్రం వాల్ నిర్మాణంతో పాటు సమాంతరంగా ఎర్త్ కం రాక్ ఫిల్లింగ్ (ఈసీఆర్ఎఫ్) పనులు కూడా చేపట్టాల్సి ఉంది. త్వరలోనే సహాయ, పునరావాసం (ఆర్అండ్ఆర్)తో పాటు భూసేకరణ పనులు కూడా పున:ప్రారంభించి వేగవంతం చేయాలి. షెడ్యూల్ ప్రకారం ఒక్క గంట కూడా వృధా కాకుండా పోలవరం ప్రాజెక్టు పూర్తి చేసేలా పక్కా ప్రణాళిక రూపొందించాలని ఈ సందర్భంగా అధికారులకు మంత్రి నిమ్మల దిశా నిర్దేశం చేశారు. ఈ సమావేశంలో జలవనరుల శాఖ ఇంజనీర్ ఇన్ చీఫ్ ఎం. వెంకటేశ్వరావు, పోలవరం ప్రాజెక్ట్ చీఫ్ ఇంజనీర్ నరసింహ మూర్తి లతో పాటు కాంట్రాక్ట్ ఏజెన్సీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## శాంతి భద్రతలకు అధిక ప్రాధాన్యం



ముండ్లమూరు పోలీసు స్టేషన్‌లో డ్రోన్ కెమేరాను ప్రారంబిస్తున్న దర్శి టీడీపీ ఇన్‌చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, లలిత్‌సాగర్ తదితరులు

**టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి**

ముండ్లమూరు, డిసెంబరు 9 :

శాంతి భద్రతలకు కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని టీడీపీ నియోజ కవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. ముండ్లమూరు పోలీసు స్టేషన్‌కు సోమవారం దర్శి మండలం రాజంపల్లి గ్రామానికి చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజనీరు తానికొండ వెంకటరావు డ్రోన్ కెమెరాను అందజేశారు. ఈసందర్భంగా డాక్టర్ లక్ష్మి మాట్లాడుతూ నేరాల కట్టడికి ప్ర భుత్వం చర్యలు తీసుకుంటుందని చెప్పారు. ఈక్రమంలో సాంకేతిక పరిజ్ఞానంతో డ్రోన్‌లను ఉప యోగించి ఎలాంటి నేరం కూడా జరగకుండా చూడటమే కూటమి ప్రభుత్వ ధ్యేయమన్నారు. నేరాలు, రోడ్డు ప్రమా దాలతో పాటు వివిధ ఘటనలలో వెంటనే నేరం చేసిన వారిని గుర్తిం చేందుకు డ్రోన్ కెమెరా ఎంతో ఉపయో గపడుతుందన్నారు. డ్రోన్ కెమెరా దాత వెంకటరావును ప్రత్యేకంగా అభినంది స్తున్నట్టు చెప్పారు. కార్యక్రమంలో టీడీపీ నియోజకవర్గ నాయకుడు డాక్టర్ లలిత్‌సాగర్, సీఐ రామారావు, ఎస్ఐలు వై.నాగరాజు, మురపాటి శ్రీనివాస రావు, సోమేపల్లి శ్రీనివాసరావు, కోడెగ మస్తాన్‌రావు, మేదరమెట్ల వెంకటరావు, వేముల పద్మ జాన కిరామయ్య, కూరపాటి నారాయ ణ స్వామి, గజ్జల సుబ్బారెడ్డి, పాల పర్తి సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో వచ్చిన వినతులు



కర్నూల్ డిసెంబర్ 9 (రిపబ్లిక్ న్యూస్):

మంత్రాలయం మండలం సూగురు గ్రామ రైతులు శేఖర్, తరసాలప్ప, భీమన్న, హనుమంతు, తదితర రైతులు మా గ్రామములో మేరప, పత్తి, పంటలు సాగు చేసుకున్నాం వర్ష ప్రభావంతో పంటలు దెబ్బ తిన్నాయి దయతో పంట నష్టం ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. ఓర్వకల్లు మండలం లొద్దిపల్లె గ్రామములోని దళిత కుటుంబీకులు శ్రీనివాసులు, ఎం.నాగన్న,బి.రాజేష్ తదితరులు మా దళిత కుటుంబాలకు 2010 వ సంవత్సరములో రెవిన్యూ మరియు ఫారెస్ట్ డిపార్ట్మెంట్ వారు జాయింట్ సర్వే చేసి సర్వేనెంబర్ 130/ఏ మరియు 129/ఏ లో పట్టా పాస్ పుస్తకాలు ఇచ్చారు. కానీ ఇంతవరకు ఆన్లైన్లో నమోదు చేయలేదు నమోదు చేయించాలని కోరుతూ అర్జీ సమర్పించారు.

"కర్నూలు రజక భవన్" అధ్యక్షులు లక్ష్మన్న, కార్యదర్శి పెద్ద పడకాన రంగన్న, మా రజకులకు చిత్తారు వీధి జమ్మి చెట్టు దగ్గర నూతనంగా ధోబి ఘాట్ ఏర్పాటు చేశారు చాలా సంతోషం. అలాగే ఉతికిన బట్టలను ఆరబెట్టుట కొరకు కూడా స్థలము కేటాయించాలని కోరుతూ అర్జీ సమర్పించారు.సి బెళగల్ మండలం గుడికల్ నివాసి లింగమ్మ నాకు పోలియో సోకినది సదరన్ సర్టిఫికెట్ లో పోలియో శాతం చాలా తక్కువగా ఉన్నట్లు నమోదు చేశారు. ఈ సర్టిఫికెట్ ను క్యాన్సల్ చేసి మరల సదరన్ క్యాంపులో పాల్గొనేందుకు అవకాశం కల్పించాలని కోరారు అర్జి సమర్పించారు.

# ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం..ఎమ్మెల్యే బుడ్డా.





## -తెలుగు గంగ జలాశయంలో 7 లక్షల 50వేల చేప పిల్లల విడుదల.

వెలుగోడు డిసెంబర్ 9 రిపబ్లిక్ న్యూస్ :

రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ఎన్డీఏ కూటమి ప్రభుత్వ లక్ష్యమని శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి అన్నారు. సోమవారం నాడు మత్సశాఖ ఆధ్వర్యంలో తెలుగు జలాశయం లో చేప పిల్లల విడుదల కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని చేప పిల్లలను అధికారులు ,ప్రజాప్రతినిధులతో కలిసి విడుదల చేశారు. అంతకుముందు గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించి చీర, సారాతో గంగమ్మ తల్లికి హారతినిచ్చారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం మత్సకారుల సంక్షేమం కోసం అనేక పథకాలను అమలు చేస్తుందన్నారు .అధికారులు ఆ పథకాలను మత్సకారుల దృష్టికి తీసుకువెళ్లి వారికి లబ్ధి చేకూరాలనిఅన్నారు.ఉదాహరణకు వలలు, చేపల వేటకు వెళ్లే బుట్టలు, ద్విచక్ర వాహనాలు పెన్షన్లు తదితర పథకాలను మత్స్యకారులు లబ్ధి పొందాలన్నారు.తెలుగు గంగ జలాశయంలో 20 లక్షల చేప పిల్లలను విడుదల చేయాలని అధికారులను చెప్పడం జరిగిందన్నారు.అందులో భాగంగా నేడు 750000 చేప పిల్లలో ( బొచ్చ 1 లక్ష, ఎర్ర మోసు 3.25 లక్ష, తెల్ల మోసు 3.25 లక్ష )విడుదల చేశామన్నారు.మరో 12,50,000 చేప పిల్లలను వీలైనంత త్వరలో జలాశయంలోకి విడుదల చేయడానికి సిద్ధం చేయాలని మత్స్యశాఖ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో.మత్స్య శాఖ జేడీ రాఘవ రెడ్డి , మండల రెవిన్యూ అధికారి శ్రీనివాసులు గౌడ్, డిప్యూటీ తహసిల్దార్ చంద్రశేఖర్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి మధు సుధన్ రెడ్డి , మత్స్య అభివృద్ధి అధికారులు పామన్న, భరత్ లాల్ నాయక్ , పంచాయతీ కార్యదర్శి సుంకన్న, గ్రామ రెవిన్యూ అధికారి చక్రి , వెలుగోడు మండల తెదేపా . అధ్యక్షుడు అన్నారపు శేషి రెడ్డి ,మాజీ సర్పంచ్ ముల్లా అబ్దుల్ కలాం, మాజీ ఎంపీపీ ఎల్లాల కృష్ణుడు, మండల టిడిపి నాయకులు మండ్ల శంకర్ రెడ్డి, డాక్టర్ జాకీర్ హుస్సేన్, ఖలీల్లా ఖాన్ ,తెలుగు రమణ, కార్పెంటర్ బాషా, సర్ఫరాజ్ ఖాన్, సయ్యద్ బాషా జనసేన నాయకులు శాలు భాష తదితర నాయకులు పాల్గొన్నారు.

## శ్రీ స్వామి అయ్యప్ప 45వ మండల విళక్కు దీపోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎన్ఎండి ఫయాజ్ .



నంద్యాల డిసెంబర్ 9 (రిపబ్లిక్ న్యూస్):

నంద్యాల స్థానిక శ్రీ స్వామి అయ్యప్ప సేవా సమాజము వారి ఆధ్వర్యంలో నిర్వహించిన 45వ మండల విళక్కు దీపోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ , టిడిపి రాష్ట్ర కార్యదర్శి రామచంద్రరావు పాల్గొని ప్రత్యేక పూజలు ( ఆయుధ పూజ , మూలవిరాట్ కు పుష్పాభిషేకం ) నిర్వహించారు . ఈ సందర్భంగా సింగారి మేళం కేరళ బృందం చే గురు స్వాముల ఆధ్వర్యంలో కళశ యాత్రను ప్రారంభించడం జరిగింది . ఈ కార్యక్రమంలో గురు స్వామి పి లక్ష్మయ్య , పసుపులేటి జనార్ధన్ , బోయ రామకృష్ణ , శేగు నాగరాజు , కామిని మల్లికార్జున , మిద్దె హుస్సేన్ , అర్చకులు గోపీనాథ్ స్వామి , గోవిందు నాయుడు , శ్రీరామ్ మూర్తి , నాగరత్నమ్మ తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్ర వ్యాప్తంగా నిరుపయోగంగా ఉన్న చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలను ప్రభుత్వం వెంటనే పునరుద్ధరించి, ప్రారంభించాలి.

**ఎస్ డబ్ల్యూ పిసి-ఘన వ్యర్థ పదార్థాల నిర్వహణ కేంద్రాల వలన వచ్చే ఆదాయంతో గ్రామ పంచాయతీలు అభివృద్ధి చెందుతాయి:-కలబండి.అంకన్న (మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు).**

పాములపాడు డిసెంబర్ 9 (రిపబ్లిక్ న్యూస్):-

రాష్ట్రవ్యాప్తంగా ప్రతి గ్రామ పంచాయతీలో నిరుపయోగంగా ఉన్న చెత్త నుండి సంపద తయారీ కేంద్రాల(ఎస్ డబ్ల్యూ పిసి, ఘన వ్యర్థ పదార్థాల నిర్వహణ కేంద్రం)ను ప్రభుత్వం వెంటనే పునరుద్ధరించి, ప్రారంభించాలని మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు కలబండి.అంకన్న కోరారు. ఈ సందర్భంగా మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు కే.అంకన్న మాట్లాడుతూ ఇంతకుముందు తెలుగుదేశం ప్రభుత్వంలోనే అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా ప్రతి గ్రామపంచాయతీలో పరిశుభ్రతే ఆరోగ్యం, మనమందరం ఒక అడుగు ముందుకు స్వచ్ఛత వైపు వేద్దాం అనే నినాదంతో గ్రీన్ అంబాసిడర్లను పెట్టి, గ్రామంలో ప్రతి ఇంటింటికి వెళ్లి తడి చెత్తను, పొడి చెత్తను సేకరించి తీసుకొని రావడానికి వీరిని నియమించడం జరిగిందన్నారు. ఈ సేకరించిన వ్యర్థాలను ఎస్ డబ్ల్యూ పిసి ఘన వ్యర్థ పదార్థాల నిర్వహణ కేంద్రానికి తీసుకెళ్లి, అక్కడ తడి చెత్తను, పొడి చెత్తను, మరియు పాత వస్తువులను సపరేట్ చేసి, ఆయా గాట్లలో వేయాలన్నారు. ఈ సేకరించిన చెత్త నుండి వర్మి కాంపోస్టును తయారు చేయడానికి, ఇనుము, ప్లాస్టిక్, గాజు, వంటి పాత వస్తువులను రీసైకిలింగ్ చేయడానికి మిషనరీని ఏర్పాటు చేసి, చెత్త నుండి సంపద తయారీ కేంద్రాల(ఎస్ డబ్ల్యూ పిసి-ఘన వ్యర్థ పదార్థాల నిర్వహణ కేంద్రం)ను కోట్లు ఖర్చుపెట్టి నిర్మించడం జరిగిందన్నారు. వీటి వలన స్వచ్ఛభారత్ కార్మికుల(గ్రీన్ అంబాసిడర్)కు గౌరవ వేతనంతో కూడిన ఉపాధి అవకాశాలు లభిస్తాయి. గ్రామాలు పచ్చదనంతో పరిశుభ్రతతో విరసిల్లుతాయని, ఈ కేంద్రాల వలన గ్రామ పంచాయతీలకు ఆదాయం పెరుగుతుందనే ముఖ్య ఉద్దేశంతో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కానీ గత వైసిపి ప్రభుత్వంలో ఈ చెత్త నుండి సంపద తయారు చేసే కేంద్రాలను మూసి వేయడం జరిగిందన్నారు. ఇవి మూసి వేయడంతో చాలా గ్రామపంచాయతీలలో గ్రీన్ అంబాసిడర్లకు ఉపాధి పోయిందన్నారు. ఈ కేంద్రాలు నిర్భయంగా ఉండడం వలన మందు బాబులకు, అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాలుగా ఉన్నాయన్నారు. కొన్నిచోట్ల గ్రీన్ అంబాసిడర్లు పనిచేస్తున్న కూడా వీళ్లు ఇంటింటికి వెళ్లకుండా కేవలం ప్రధాన రహదారుల వెంట ఉన్న చెత్తను మాత్రం తొలగించడం జరుగుతున్నదన్నారు. కనుక ఇప్పటికైనా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కోట్లు ఖర్చుపెట్టి నిర్మించిన ఈ కేంద్రాలను వెంటనే ప్రారంభించి, గ్రీన్ అంబాసిడర్లకు ఉపాధిని, గ్రామ పంచాయతీలకు ఆదాయాన్ని పెంచడానికి, గ్రామాలకు పచ్చదనాన్ని పరిశుభ్రతను కల్పించడానికి, ప్రజల ఆరోగ్యానికి దోహదపడాలని ఆయన కోరారు.

## ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం..ఎమ్మెల్యే బుడ్డా.



తెలుగు గంగ జలాశయంలో 7 లక్షల 50వేల చేప పిల్లల విడుదల.

వెలుగోడు డిసెంబర్ 9 రిపబ్లిక్ న్యూస్

రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ఎన్డీఏ కూటమి ప్రభుత్వ లక్ష్యమని శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి అన్నారు. సోమవారం నాడు మత్సశాఖ ఆధ్వర్యంలో తెలుగు జలాశయం లో చేప పిల్లల విడుదల కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని చేప పిల్లలను అధికారులు ,ప్రజాప్రతినిధులతో కలిసి విడుదల చేశారు. అంతకుముందు గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించి చీర, సారాతో గంగమ్మ తల్లికి హారతినిచ్చారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం మత్సకారుల సంక్షేమం కోసం అనేక పథకాలను అమలు చేస్తుందన్నారు .అధికారులు ఆ పథకాలను మత్సకారుల దృష్టికి తీసుకువెళ్లి వారికి లబ్ధి చేకూరాలనిఅన్నారు.ఉదాహరణకు వలలు, చేపల వేటకు వెళ్లే బుట్టలు, ద్విచక్ర వాహనాలు పెన్షన్లు తదితర పథకాలను మత్స్యకారులు లబ్ధి పొందాలన్నారు.తెలుగు గంగ జలాశయంలో 20 లక్షల చేప పిల్లలను విడుదల చేయాలని అధికారులను చెప్పడం జరిగిందన్నారు.అందులో భాగంగా నేడు 750000 చేప పిల్లలో ( బొచ్చ 1 లక్ష, ఎర్ర మోసు 3.25 లక్ష, తెల్ల మోసు 3.25 లక్ష )విడుదల చేశామన్నారు.మరో 12,50,000 చేప పిల్లలను వీలైనంత త్వరలో జలాశయంలోకి విడుదల చేయడానికి సిద్ధం చేయాలని మత్స్యశాఖ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో.మత్స్య శాఖ జేడీ రాఘవ రెడ్డి , మండల రెవిన్యూ అధికారి శ్రీనివాసులు గౌడ్, డిప్యూటీ తహసిల్దార్ చంద్రశేఖర్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి మధు సుధన్ రెడ్డి , మత్స్య అభివృద్ధి అధికారులు పామన్న, భరత్ లాల్ నాయక్ , పంచాయతీ కార్యదర్శి సుంకన్న, గ్రామ రెవిన్యూ అధికారి చక్రి , వెలుగోడు మండల తెదేపా . అధ్యక్షుడు అన్నారపు శేషి రెడ్డి ,మాజీ సర్పంచ్ ముల్లా అబ్దుల్ కలాం, మాజీ ఎంపీపీ ఎల్లాల కృష్ణుడు, మండల టిడిపి నాయకులు మండ్ల శంకర్ రెడ్డి, డాక్టర్ జాకీర్ హుస్సేన్, ఖలీల్లా ఖాన్ ,తెలుగు రమణ, కార్పెంటర్ బాషా, సర్ఫరాజ్ ఖాన్, సయ్యద్ బాషా జనసేన నాయకులు శాలు భాష తదితర నాయకులు పాల్గొన్నారు.

# నంద్యాల ఐఎంఏ వైద్యుల ముందస్తు క్రిస్మస్ వేడుకలు



నంద్యాల డిసెంబర్ 9 ( రిపబ్లిక్ న్యూస్):

ఐఎంఏ నంద్యాల శాఖ ఆధ్వర్యంలో, స్థానిక కార్మెల్ చర్చి లో ఆదివారం రాత్రి ముందస్తు క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి.

నంద్యాల ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ మధుసూదన రావు అధ్యక్షతన,నిర్వాహక కమిటీ సభ్యులు వైద్యులు రాజశేఖర్ ,ఫ్రాంక్ మోహన్, కిషోర్, సచిన్ సుమంత్, రూఫస్ నిర్వహణలో జరిగిన ఈ ఉత్సవాలకు హైదరాబాద్ కు చెందిన ప్రముఖ క్యాన్సర్ శస్త్ర చికిత్స నిపుణులు డాక్టర్ చిన్న బాబు ముఖ్య వక్తగా ,ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ జి .రవి కృష్ణ, పాస్టర్ పాల్ వీరాంజనేయులు అతిథులుగా హాజరయ్యారు.

ఈ వేడుకలలో డాక్టర్ సచిన్ సుమంత్, డాక్టర్ కిషోర్ బృందం, కీబోర్డ్ పై కిరణ్ అందించిన సంగీత సహకారంతో ఆలపించిన క్రిస్మస్ కరోల్స్ పాటలు ఆహుతులను అలరించాయి.

డాక్టర్ చిన్నబాబు ముఖ్య వక్తగా పాల్గొని ప్రసంగిస్తూ మనిషిని సృష్టించిన దేవుడికి, మనిషికి మధ్య అనుసంధానం కొనసాగినప్పుడు మనిషి తన ధర్మాన్ని సక్రమ మార్గంలో పాటించే అవకాశం ఉంటుందన్నారు. పాల్ వీరాంజనేయులు క్రిస్మస్ పర్వదిన ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

ఈ సందర్భంగా డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ ఐఎంఏ నంద్యాల భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీకగా నిలిచిందని అన్నారు. సంక్రాంతి సంబరాలు,రంజాన్ ఇఫ్తార్, క్రిస్మస్ వేడుకలు నిర్వహించుకోవడం ఐకమత్యానికి దోహదం చేస్తుందని అన్నారు. మీ శత్రువులను కూడా ప్రేమించండి,నిన్ను ద్వేషించు వారి కొరకు ప్రార్థించండి అన్న అత్యున్నత క్షమాగుణాన్ని,ప్రేమ తత్వాన్ని జీసస్ ప్రబోధించారని అన్నారు. డాక్టర్ మధుసూదనరావు, డాక్టర్ రాజశేఖర్, డాక్టర్ సహదేవుడు, డాక్టర్ ఇంటి ఆదినారాయణ, డాక్టర్ జఫరుల్లా ప్రసంగించారు.


డాక్టర్ రాజశేఖర్ రచించిన ప్రత్యేక క్రిస్మస్ గీతాన్ని ఆవిష్కరించారు.

క్రిస్మస్ కేక్ కట్ చేసి వేడుకలు ప్రారంభించారు.అతిథులు,ఆహుతులు కొవ్వొత్తులు వెలిగించి క్యాండిల్ లైట్ సర్వీస్ నిర్వహించారు.

ముఖ్య వక్త గా పాల్గొని సందేశం ఇచ్చిన డాక్టర్ చిన్న బాబును ఐఎంఏ నంద్యాల తరఫున సత్కరించారు.

ఈ కార్యక్రమంలో నంద్యాల ఐఎంఏ వైద్యులు డాక్టర్ రాజశేఖర్, డాక్టర్ రాణి ప్రమీల,డాక్టర్ వెంకటేశ్వర్లు, డాక్టర్ కిషోర్, డాక్టర్ ఫ్రాంక్ మోహన్, డాక్టర్ సచిన్ సుమంత్, డాక్టర్ డాక్టర్ ఎస్తేర్ కిషోర్, డాక్టర్ ప్రశాంత్, డాక్టర్ రూఫస్, డాక్టర్ నిస్సీ రూపస్,డాక్టర్ రేచల్, డాక్టర్ కిరణ్మయి, డాక్టర్ వినోద్ ,డాక్టర్ ప్రతిభా గ్లోరీ, డాక్టర్ రాబర్ట్ కెనడి , కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొన్నారు.

# ఉర్దూ జూనియర్ కళాశాలలో కంప్యూటర్లు పంపిణీ చేసిన ఎన్ఎండి ఫయాజ్



**నంద్యాల డిసెంబర్ 9 (రిపబ్లిక్ న్యూస్):**

నంద్యాల ప్రభుత్వ ఉర్దూ జూనియర్ కళాశాలలో కళాశాల ప్రిన్సిపల్ బి కరీముల్లా అధ్యక్షతన నిర్వహించిన కంప్యూటర్ లా పంపిణి కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర యువ నాయకుడు ఎన్ఎండి ఫయాజ్ పాల్గొని విద్యార్థినిలకు కంప్యూటర్లు పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా ఎన్ఎండి ఫయాజ్ మాట్లాడుతూ గతంలో మన ప్రియతమ నాయకుడు , మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట ఇచ్చిన ప్రకారం ఈరోజు విద్యార్థులకు కంప్యూటర్ లు పంపిణీ చేయడం జరిగిందని . కావున విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకొని మంచి పేరు తెచ్చుకోవాలని పిల్లలను ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో టిడిపి నంద్యాల పట్టణ అధ్యక్షులు మునియర్ ఖలీల్ అహ్మద్ , ఇమాముల సంఘం అధ్యక్షుడు అంజాద్ భాష , టిడిపి నాయకులు మిద్దె ఉసేని , 15 వ వార్డ్ టిడిపి ఇంచార్జ్ ఎబినేజర్ , కామిని మల్లికార్జున , ఇసుక చాంద్ , ప్రభాకర్ , సుబ్బు తదితరులు పాల్గొనడం జరిగినది

## సంక్షేమ హాస్టళ్లకు నిధులు మంజూరు

**కర్నూల్ డిసెంబర్ 9 ( రిపబ్లిక్ న్యూస్):**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము, 2024-25 సంవత్సరానికి కర్నూలు జిల్లాలోని సాంఘిక సంక్షేమ శాఖా పరిధిలోని ప్రభుత్వ భవనాలలో నడుపబడుచున్న (24) బాలుర, బాలికల వసతి గృహములకు చిన్న, పెద్దపాటి అనగా త్రాగు నీటి సరఫరా, విద్యుతీకరణ, దోమల నిరోధక జాలాలు, తలుపులు కిటికీలకు, పై కప్పులకు, ఫ్లోరింగ్, కంపౌండ్ గోడల, టాయిలెట్స్ మరమ్మత్తులకు రూ.789.99 లక్షలు నిధులు మంజూరు చేయడము జరిగినదని సోమవారం సాంఘిక సంక్షేమ శాఖ సంయుక్త సంచాలకురాలు తులసీదేవి తెలిపారు. ఈ మరమ్మత్తులు చేపట్టుటకు మరమ్మతులు వాస్తవ అవసరాలు, అత్యవసరాల ఆధారంగా ప్రాధాన్యత ఇవ్వాలి, పునరావృత పనులను నివారిస్తూ, అనవసరమైన, మరమ్మతులు కాకుండా, మరమ్మతులు సమగ్రంగా ఉండి అన్ని సమస్యలను పరిష్కరించేల, అంతర్గత నిర్వహణలో దీర్ఘకాలిక సుస్థిరతను నిర్ధారించేల నాణ్యతా ప్రమాణాలకు కట్టుబడి ఉండేల సంబంధిత ఎగ్జిక్యూటివ్ ఏజెన్సీల ద్వార డిసెంబర్ 2024 నెల ఆఖరి లోగ మరమ్మత్తులన్ని పూర్తిచేయుటకు ఆదేశించారు.

## ఆత్మహత్య చేసుకోవడానికి ప్రయత్నించిన అమ్మాయిని కాపాడిన శ్రీశైలం పోలీసులు



**నంద్యాల క్రైం, డిసెంబర్ 9, (రిపబ్లిక్ న్యూస్)**

: ఆదివారం సాయంత్రం సుమారు 04.00 గంటల సమయంలో గుంటూరు జిల్లా, తెనాలి మండలం, కొలకలూరు గ్రామానికి చెందిన బుర్రి వెన్నెల ఇంట్లో వాళ్ళ అమ్మ ఆరోగ్యం బాగాలేనందున లోన్ యాప్స్ ద్వారా రూ 15,000/- లోన్ తీసుకుని తీసుకున్న మొత్తానికి 5 రెట్లు ఎక్కువ మొత్తం డబ్బులు చెల్లించినప్పటికీ ఇంకా డబ్బులు కట్టాలని కట్టకపోతే లోన్ యాప్స్ వాళ్ళు ఆమె వ్యక్తిగత ఫొటోస్ వీడియోస్ ఆన్లైన్ లో అప్లోడ్ చేస్తామని బెదిరించడం వలన ఆ వేధింపులు తట్టుకోలేక చనిపోవాలనే ఉద్దేశంతో శ్రీశైలం వచ్చి శ్రీశైలం నందు గల శిఖరం దగ్గర లోని 20 అడుగుల ఎత్తుగల గోడ నుంచి కిందికి దూకింది. ఈ విషయం తెలుసుకున్న శ్రీశైలం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ సీఐ, ప్రసాద్ రావు వారి సిబ్బంది రవికుమార్, వెంకటనారాయణ, నాగవేణి, శివమహీంద్రరెడ్డి, రఘునాధుడు, రాజేంద్రకుమార్, ప్రసాద్, లాల్యా లతోపాటు వెళ్లి రాత్రి అంతా అడివిలో గాలింపులు చేపట్టి దొరకకపోయేసరికి, మళ్లీ తిరిగి సోమవారం వేకువ జామునుంది ఆమె కోసం అడివిలో గాలింపులు చేపట్టి అతి కష్టం మీద బుర్రి వెన్నెల ను కనిపెట్టి అడవి నుండి బయటకు తీసుకుని వచ్చి, ఆమె కుటుంబ సభ్యులకు సమాచారం అందించి దెబ్బలతో ఉన్న ఆమెను శ్రీశైలం దేవస్థానం హాస్పిటల్ నందు చికిత్స ఇప్పించి క్షేమంగా వారి తల్లిదండ్రులకు అప్పగించడం జరిగింది. లోన్ ఆప్స్, సైబర్ నేరాల దృష్ట్యా జాగ్రత్త వహించాలని, అప్రమత్తంగా ఉండాలని సూచించడం జరిగినది. యువతిని ప్రాణాలుతొ కాపాడినందుకు ఆమె కుటుంబ సభ్యులు శ్రీశైలం పోలీసులను నంద్యాల జిల్లా ఎస్పీ అభినందించారు.

## జిల్లా పోలీసు "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ" కార్యక్రమానికి 70 ఫిర్యాదులు





### -విచారణ జరిపి చట్ట పరిధిలో న్యాయం చేస్తాం

**నంద్యాల క్రైం, డిసెంబర్ 9, (రిపబ్లిక్ న్యూస్):**

పట్టణంలోని బొమ్మలసత్రం వద్దగల జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాల మేరకు సోమవారం అడిషనల్ ఎస్పీ అడ్మిన్ యుగంధర్ బాబు "ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం) కార్యక్రమంలో పాల్గొని 70 ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజల ఇచ్చిన ఫిర్యాదులపై పూర్తిస్థాయిలో చట్ట ప్రకారం విచారణ జరిపి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. చట్ట పరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని, ఫిర్యాదులను మళ్ళీ పునరావృతం కాకుండా చూడాలి. పి.జి.ఆర్.ఎస్ ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి చట్ట పరిధిలో సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. ఈ "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ" కార్యాక్రమంలో సివిల్ తగాదాలు,కుటుంబ కలహాలు, అతారింటి వేదింపులు,ఉదోగం ఇప్పిస్తానని మోసాలు,అన్నదమ్ముల ఆస్థి పంపకాలలో మనస్పర్ధలు మొదలగునవి ఉన్నాయి. ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.

## తెలుగు యువత ఉపాధ్యక్షుడు షేక్.అబ్దుల్ హాఫీస్



**చైర్మన్ గా పదవి బాధ్యతలు చేపట్టిన మౌలానా ముస్తాక్ అహ్మద్ కు శు భాకాంక్షలు తెలియజేసిన టిడిపి మైనార్టీ సెల్ నంద్యాల పార్లమెంట్ కార్యదర్శి ఎస్ఎండి. బషీర్ అహ్మద్, పాములపాడు మండల తెలుగు యువత ఉపాధ్యక్షుడు షేక్.అబ్దుల్ హాఫీస్**

**పాములపాడు డిసెంబర్ 9 (రిపబ్లిక్ న్యూస్):-**

విజయవాడలోని, తుమ్మలపల్లి కాలక్షేత్రంలో, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ గా పదవీ బాధ్యతలు స్వీకరించిన మౌలానా ముస్తాక్ అహ్మద్ కు టిడిపి మైనార్టీ సెల్ నంద్యాల పార్లమెంట్ కార్యదర్శి ఎస్ఎండీ. బషీర్ అహ్మద్, పాములపాడు మండల తెలుగు యువత ఉపాధ్యక్షుడు షేక్.అబ్దుల్ హాఫీస్ లు పుష్పగుచ్చాలు, పూల బొకేలు చేతికిచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా టిడిపి మైనార్టీ సెల్ నంద్యాల పార్లమెంట్ కార్యదర్శి బషీర్ అహ్మద్, పాములపాడు మండల తెలుగు యువత ఉపాధ్యక్షుడు అబ్దుల్ హాఫిజ్ లు చైర్మన్ మౌలానా ముస్తాక్ అహ్మద్ కు ముస్లిం మైనార్టీల సమస్యలను పరిష్కరించాలని, పేద ముస్లిం మైనార్టీలకు న్యాయం చేయాలని, ముస్లిం నిరుద్యోగ యువతీ, యువకులకు విద్యా, ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వీరితోపాటు మద్దూరు హాఫీసాబ్ సనావుల్లా, రుద్రవరం పన్నేగట్ల.హుస్సేన్ బాషా, తదితర ముస్లిం మైనార్టీ నాయకులు చైర్మన్ మౌలానా ముస్తాక్ అహ్మద్ కి శు భాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

## బైరెడ్డి నగర్ సంఘటన స్థలానికి చేరుకుని దర్యాప్తు చేపట్టిన జిల్లా ఎస్పీ



**నంద్యాల క్రైం, డిసెంబర్ 9, (రిపబ్లిక్ న్యూస్):**

జిల్లా పరిధిలోని నందికొట్కూర్ బైరెడ్డినగర్ లో సోమవారము జరిగిన విషయం తెలియగానే వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని విచారణ చేయడం జరిగింది. అనంతరం జిల్లా ఎస్పీ మీడియాతో మాట్లాడుతూ

లహరి నందికొట్కూరులో ఇంటర్మీడియట్ చదువుతుంది. గతంలో అమ్మాయి,అబ్బాయికి పరిచయం...ఇద్దరు వెల్దుర్తి మండలంలో చదువుకున్నారు. అమ్మాయి వాళ్ళ తాత ఇంట్లో ఉంటూ చదువుకోవడానికి వచ్చింది. లహరి, రాఘవేంద్రలు ఇద్దరూ మంటలలో కాలిపోవడం జరిగిందని అయితే లహరి ఇంటి వద్దనే చనిపోగా రాఘవేంద్రకు 30 నుండి 40% వరకు కాలిన గాయాలతో హాస్పిటల్లో చికిత్స నిమిత్తం చేర్పించడం జరిగింది. అమ్మాయిని హాస్పిటల్ కు పోస్ట్ మార్టం నిమిత్తం తరలించడం జరిగింది. మంటలు రావడానికి గల కారణాలపై క్లూస్ టీం దర్యాప్తు చేస్తుంది.సంఘటన స్థలంలో అన్ని క్లూస్ సేకరించడం జరుగుతుంది. పై సమాచారం అంతా ప్రాథమిక దర్యాప్తుగా మీడియాకు తెలియజేయడం జరిగిందని, దర్యాప్తు పూర్తయిన అనంతరం వివరాలు తెలియజేస్తామని జిల్లా ఎస్పీ తెలిపారు.

## భారీ వర్షాల నేపథ్యంలో రైతులు నష్టపోకుండా వరి,పొగాకు పంటకోతలను వాయిదా వేసుకోవాలి






### జిల్లా వ్యవసాయ శాఖ అధికారి పి.ఎల్.వరలక్ష్మి

**కర్నూలు, డిసెంబర్ 9(రిపబ్లిక్ న్యూస్)::**

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్ప పీడనం కారణంగా ఈనెల 11 మరియు 12వ తేదీలలో దక్షిణ కోస్తా మరియు రాయలసీమ జిల్లాలకు మోస్తరు నుండి భారీ వర్ష సూచన ఉందని వాతావరణ శాఖ సూచించిన నేపథ్యంలో జిల్లాలో వరి మరియు పొగాకు పంట సాగు చేసిన రైతులు పంటకోతలను వాయిదా వేసుకోవాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి పి.ఎల్.వరలక్ష్మి సూచించారు.. జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల మేరకు ఆమె ఒక ప్రకటన జారీ చేశారు.పంట కోత పూర్తి అయిన రైతులు ధాన్యం రాశులను సురక్షిత ప్రాంతంలో భద్రపరచుకోవాలని, వీలుపడని రైతులు ధాన్యం రాశులను పూర్తిగా కప్పి ఉంచుకోవాలని ఆమె సూచించారు . ఒకవేళ ధాన్యం తడిచినట్లైతే ఎకరానికి 25 కేజీల ఉప్పును వరిపన్నెల పై చల్లినచో నష్ట శాతాన్ని తగ్గించుకోవచ్చున్నారు.. జిల్లా మార్కెటింగ్ సహకార సంస్థ వారు 18ని24 సైజు గల టార్పాలిన్ పట్టాలను ఒకటి రూ.1600/- చొప్పున జిల్లాలోని ఎమ్మిగనూరు కర్నూలు,డోన్, పత్తికొండ, దేవనకొండ, ఆలూరు తదితర శాఖల యందు అందుబాటులో ఉంచడమైనదని, అవసరమైన రైతు సోదరులు కొనుగోలు చేసి పంటలను కాపాడుకొనవలసినదిగా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా వ్యవసాయ శాఖ తరపున రైతు సోదరులకు విజ్ఞప్తి చేస్తున్నామని తెలిపారు



## ఏపీ బహుజన జేఏసీ కార్యా లయం నందు పాలపర్తి జోన ఘన నివాళి...



**,భీమవరం:**

భీమవరం ఏపీ బహుజన్ చేసి కార్యాలయం నందు వైయ స్సార్సీపి దళితనేత గుండె పోటుతో మృతి చెందడం వల్ల నేడు కార్యాలయం నందు అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.అనంతరం జేఏసీ ఫౌండర్ చైర్మన్ తాళ్లూరి మధు మరియుదళిత ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు గంట సుందర్ కుమార్ మాట్లా డుతూ దళిత జాతికి ఆయన చేసిన సేవలు దళిత జాతికి అభ్యున్నతి కోసం పాటుప డిన చేసిన వ్యక్తి ఆయన చేసిన సేవలును కొనియా డారు అనంతరం ఆయన మృ తిపట్ల పట్ల ప్రగడ సనుభూతి సంతాపం తెలియజేస్తూ ఘన నివాళులర్పించారు. అనంత రం ఆయన కుటుంబానికి ప్రగడ సనుభూతి తెలియ జేశారు.

## మహానందీశ్వర దంపతులకు వైభవంగా పల్లకీ సేవ



మహానంది, డిసెంబర్ 9 , (రిపబ్లిక్ న్యూస్): మహానందిలో కొలువైన మహానందీశ్వర దంపతులకు సోమవారం రాత్రి పల్లకిసేవ వైభవంగా జరిగింది. ఈఓ నల్లకాల్వ శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో వేద పండితులు రవిశంకర్ అవధాని, అర్చకులు ముందుగా శ్రీ మహానందీశ్వర స్వామి ఉత్సవ మూర్తులను విశేషంగా అలంకరించారు. అనంతరం స్థానిక అలంకార మండపంలో గణపతి పూజ, పుణ్యాహవచనం, అలంకార హారతులు చేసి స్వామి, అమ్మవార్లను పల్లకిలో కొలువు చేశారు. ఆలయ ప్రాకారాల్లో స్వామివార్ల పల్లకి ఉత్సవం కన్నులపండువగా సాగింది. పలు ప్రాంతాల అయ్యప్ప స్వామి భక్తులు పల్లకిని మోస్తూ భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు.



## కబ్జాలకు గురైన ప్రభుత్వ పంట కాలువలను గుర్తించి, రైతులకు న్యాయం చేయాలని కోరుతూ తహసిల్దార్ సుభద్రమ్మ కు రైతులతో కలిసి వినతి పత్రం సమర్పించిన ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ ఎల్.స్వాములు





**కానుక ప్రతినిధి**

**పాములపాడు (డిసెంబర్-9):-ప్రభుత్వ పంట కాలువలను గుర్తించి రైతులకు న్యాయం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ ఎల్ స్వాములు మాదిగ అధికారులు డిమాండ్ చేశారు.**

ఈ సందర్భంగా తహసిల్దార్- సుభద్రమ్మ కి వినతి పత్రం సమర్పిస్తూ, ఆయన మాట్లాడుతూ నంద్యాల జిల్లా, పాములపాడు మండలంలోని, రుద్రవరం గ్రామంలో ఊరికి ఆనుకొని ఉన్న గుడిపాల్ల పంట కాలువను పూడ్చడం వలన అధికారులు గుర్తించకపోవడం వలన 521. 554. 518.519 సర్వే నంబర్లలో గల పెద్ద శివుడు, తమ్మ రాజు, శ్రీనివాసులు, పి.శివుడు, ఎస్. వెంకటేశ్వర్లు అనే రైతులకు సంబంధించిన పది ఎకరాలకు సాగు నీరు లేక గత మూడు సంవత్సరాల నుండి పంటలు ఎండిపోతున్నాయని ఆయన అన్నారు.ఇంకొక రైతు పైన కాలువను పూడ్చినందుకు నా పొలం దగ్గర నీళ్లు ఎక్కువ అవుతున్నాయని ఎత్తుగా కట్టడం వలన 540. 541.521.539.519 568. 569. సర్వే నంబర్లకు చెందిన

కురు సాహెబ్, రాముడు, నాగేశ్వరరావు, వీరస్వామి, ఇస్మాయిల్, హిమాంసా, శివ, దస్తగిరి, రామకృష్ణుడు అనే రైతులకు సంబంధించిన 15 ఎకరాల భూమి మునకకు గురై పంటలు మునిగిపోతున్నాయని దాదాపుగా నెల రోజులు నుండి రెవిన్యూ అధికారులకు కేసీ కెనాల్ అధికారులకు నిరసన రూపంలో వినతి పత్రాలు మరియు ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వినతి పత్రం సమర్పించిన ఇంతవరకు న్యాయం జరగలేదని, ప్రజలకు ప్రజా సమస్యల పరిష్కార వేదికపై నమ్మకం పోతుందని ఆయన అన్నారు. మరియు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లిన కిందిస్థాయి అధికారులు సమస్యపై నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆయన మండిపడ్డారు. రైతుల పొలాలు ఒకవైపు ఎండిపోతున్న మరోకవైపు మునిగిపోతున్న నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులపై జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.వెంటనే సమస్యను పరిష్కరించకుంటే రైతులను సమాయత్తం చేసి ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రుద్రవరం గ్రామ రైతులు, ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్ర వ్యాప్తంగా నిరుపయోగంగా ఉన్న చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలను ప్రభుత్వం వెంటనే పునరుద్ధరించి, ప్రారంభించాలి.

**ఎస్ డబ్ల్యూ పిసి-ఘన వ్యర్థ పదార్థాల నిర్వహణ కేంద్రాల వలన వచ్చే ఆదాయంతో గ్రామ పంచాయతీలు అభివృద్ధి చెందుతాయి:-కలబండి.అంకన్న (మాల మహానాడు రాయలసీమఅధ్యక్షుడు).**

**పాములపాడు డిసెంబర్ 9 (రిపబ్లిక్ న్యూస్):-**

రాష్ట్రవ్యాప్తంగా ప్రతి గ్రామ పంచాయతీలో నిరుపయోగంగా ఉన్న చెత్త నుండి సంపద తయారీ కేంద్రాల(ఎస్ డబ్ల్యూ పిసి, ఘన వ్యర్థ పదార్థాల నిర్వహణ కేంద్రం)ను ప్రభుత్వం వెంటనే పునరుద్ధరించి, ప్రారంభించాలని మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు కలబండి.అంకన్న కోరారు. ఈ సందర్భంగా మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు కే.అంకన్న మాట్లాడుతూ ఇంతకుముందు తెలుగుదేశం ప్రభుత్వంలోనే అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా ప్రతి గ్రామపంచాయతీలో పరిశుభ్రతే ఆరోగ్యం, మనమందరం ఒక అడుగు ముందుకు స్వచ్ఛత వైపు వేద్దాం అనే నినాదంతో గ్రీన్ అంబాసిడర్లను పెట్టి, గ్రామంలో ప్రతి ఇంటింటికి వెళ్లి తడి చెత్తను, పొడి చెత్తను సేకరించి తీసుకొని రావడానికి వీరిని నియమించడం జరిగిందన్నారు. ఈ సేకరించిన వ్యర్థాలను ఎస్ డబ్ల్యూ పిసి ఘన వ్యర్థ పదార్థాల నిర్వహణ కేంద్రానికి తీసుకెళ్లి, అక్కడ తడి చెత్తను, పొడి చెత్తను, మరియు పాత వస్తువులను సపరేట్ చేసి, ఆయా గాట్లలో వేయాలన్నారు. ఈ సేకరించిన చెత్త నుండి వర్మి కాంపోస్టును తయారు చేయడానికి, ఇనుము, ప్లాస్టిక్, గాజు, వంటి పాత వస్తువులను రీసైకిలింగ్ చేయడానికి మిషనరీని ఏర్పాటు చేసి, చెత్త నుండి సంపద తయారీ కేంద్రాల(ఎస్ డబ్ల్యూ పిసి-ఘన వ్యర్థ పదార్థాల నిర్వహణ కేంద్రం)ను కోట్లు ఖర్చుపెట్టి నిర్మించడం జరిగిందన్నారు. వీటి వలన స్వచ్ఛభారత్ కార్మికుల(గ్రీన్ అంబాసిడర్)కు గౌరవ వేతనంతో కూడిన ఉపాధి అవకాశాలు లభిస్తాయి. గ్రామాలు పచ్చదనంతో పరిశుభ్రతతో విరసిల్లుతాయని, ఈ కేంద్రాల వలన గ్రామ పంచాయతీలకు ఆదాయం పెరుగుతుందనే ముఖ్య ఉద్దేశంతో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కానీ గత వైసిపి ప్రభుత్వంలో ఈ చెత్త నుండి సంపద తయారు చేసే కేంద్రాలను మూసి వేయడం జరిగిందన్నారు. ఇవి మూసి వేయడంతో చాలా గ్రామపంచాయతీలలో గ్రీన్ అంబాసిడర్లకు ఉపాధి పోయిందన్నారు. ఈ కేంద్రాలు నిర్భయంగా ఉండడం వలన మందు బాబులకు, అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాలుగా ఉన్నాయన్నారు. కొన్నిచోట్ల గ్రీన్ అంబాసిడర్లు పనిచేస్తున్న కూడా వీళ్ల ఇంటింటికి వెళ్లకుండా కేవలం ప్రధాన రహదారుల వెంట ఉన్న చెత్తను మాత్రం తొలగించడం జరుగుతున్నదన్నారు. కనుక ఇప్పటికైనా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కోట్లు ఖర్చుపెట్టి నిర్మించిన ఈ కేంద్రాలను వెంటనే ప్రారంభించి, గ్రీన్ అంబాసిడర్లకు ఉపాధిని, గ్రామ పంచాయతీలకు ఆదాయాన్ని పెంచడానికి, గ్రామాలకు పచ్చదనాన్ని పరిశుభ్రతను కల్పించడానికి, ప్రజల ఆరోగ్యానికి దోహదపడాలని ఆయన కోరారు.




## మత్స్యకార ఉప కులాలనూ వర్గీకరణ చేయాలి
## రాష్ట్ర మత్స్య కార నేత పీక్కి కోదండరాం



నక్కపల్లి : రాష్ట్రంలోని మత్స్యకార ఉప కులాలనూ వర్గీకరణ చేయాలని రాష్ట్ర మత్స్య కార నేత పీక్కి కోదండరాం ప్రభుత్వానికి ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.ఈ మేరకు సోమవారం ఆయన మత్స్య కార నాయకులు చింతకాయల శ్రీనివాస్ తో కలసి రాష్ట్రంలో గల మత్స్యకార ఉప కులాలకు సంబంధించి పూర్తి వివరాలను పత్రికలకు విడుదల చేశారు.ఏ సామాజిక వర్గంలో అయినా అసమానతలు ఉంటాయని పేర్కొంటూ ఆయన అన్ని మత్స్య కార ఉపకులాలు సామాజికంగా రాజకీయంగా అభివృద్ధి చెందవలసిన అవసరం ఉన్నదన్నారు. ఆంధ్రప్రదేశ్ లో మత్స్య కార జాతిలు 14 వరకు ఉన్నాయని తెలియజేశారు. ఇందులోఅగ్నికుల క్షత్రియ,పల్లి, వాడ బలిజ,బెస్త, జాలరి,గంగవారు, గంగపుత్ర,గూండ్ల, వన్యకుల క్షత్రియ, వన్నెకాపు,వన్నెరెడ్డి, పల్లికాపు,పల్లిరెడ్డి, నెయ్యల,పట్టపు,మత్స్య కార ఉప కులాలు ఉన్నట్లు తెలిపారు. ఈ 14 మత్స్య కార ఉప కులాలను వర్గీకరణ చెయ్యాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని కోదండరాం అన్నారు.ఈ వర్గీకరణ చేయకపోతే జరిగే నష్టం గురించి వివరిస్తూ ఆయన, ఉపకులంలో ఒకటి లేదా రెండు ఉప కులాలు ఉన్న వాళ్ళు క్యాబినెట్ హోదా సహా అర్థక,విద్య ఉద్యోగ రంగాల్లో పెద్దల సభకు వెళ్లే పరిస్థితి ఉంటుంది కాబట్టి మిగతా 12మత్స్య కార ఉప కులాలు ఇప్పటి వరకు అసెంబ్లీ గేటు గాని క్యాబినెట్ హోదాతో సహా ఐఏఎస్ అయిన వారు ఎవరూ లేరని కోదండరాం చెప్పుకొచ్చారు.వాళ్ల తరపున గొంతెత్తి మాట్లాడడానికి కనీసం అవకాశం కూడా లేకుండా పోయింది కనుక ఈ 14 మత్స్య కార ఉప కులాలు సామాజికంగా రాజకీయంగా,నైతికంగా ఆర్థిక సహా ఉద్యోగాల్లో అభివృద్ధి చందవలసిన అవసరం ఎంతైనా ఉన్నదని కోదండరాం తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. కాబట్టి మత్స్యకార జాతి ఉప కూలాలను వర్గీకరణ చేయాలని రాష్ట్ర మత్స్య కార నేత కోదండరాం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## ప్రజా ఫిర్యాదుల పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకోండి.






**ప్రజా సమస్యల పరిష్కార వేదికలో 141 ఫిర్యాదులు**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

**నంద్యాల ప్రతినిధి, డిసెంబర్ 09, రిపబ్లిక్ న్యూస్ ::**

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదికలో స్వీకరించిన ప్రతి ఫిర్యాదుపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పరిష్కరించాలని జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. జాయింట్ కలెక్టర్ సి. విష్ణుచరణ్, డిఆర్ఓ రాము నాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదులకు ప్రాధాన్యత ఇచ్చి నిర్ణీత గడువులోగా వేగంగా పరిష్కరించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. పెండింగులో ఉన్న 927 దరఖాస్తులను పరిశీలించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. తొమ్మిది రీఓపెన్ కేసులను సాయంత్రంలోగా క్లియర్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి వచ్చి పెండింగులో వున్న ఒక్క సమస్యను కూడా క్లియర్ చేయాలన్నారు. 24, 48,72 గంటలలో పరిష్కరించాల్సిన సమస్యలన్నీ వెంటనే పరిష్కరించాలన్నారు. కలెక్టర్ల కాన్ఫరెన్స్లో మొదటి అంశమే పిజిఆర్ఎస్ రెడ్రసల్ పై సమీక్ష ఉంటుందని ఈ రెండు రోజుల్లో పరిష్కరించాల్సిన సమస్యలన్నింటిని పరిష్కరించి అప్లోడ్ చేయాలని కలెక్టర్ అధికారులు ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన కొన్ని సమస్యలు.... తరిగోపుల గ్రామ నివాసితురాలు మద్దమ్మ సర్వే నెం. 497లో 33.58 ఎకరాలు తన పేరు మీద ఉన్నట్లు పట్టా ఇచ్చారని... భూమి మీద తానే సాగు చేసుకుంటున్నానని సంబంధిత భూమిని అన్య వ్యక్తులపై వ్రాసారని తన సమస్యను పరిష్కరించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు ను సమర్పించుకున్నారు. 167కె జాతీయ రహదారిలో హౌసింగ్ లేఔట్ కాలనీలో గృహాలు కోల్పోయిన 130 బాధిత కుటుంబాలకు నష్ట పరిహార చెల్లింపు, ప్రత్యామ్నాయ స్థల ఏర్పాటుపై ప్రతిపాదనలు పంపాలని కలెక్టర్ ఆత్మకూరు ఆర్డీవోను ఆదేశించారు. నందికొట్కూరు మండలానికి చెందిన పెద్ద శేషన్న తన తండ్రికి మద్దిగట్ల గ్రామ సర్వే నంబర్ 112/2,113/4బీ మరియు 67/1ఎ8 లలో 3 ఎకరాల 31 సెంట్ల పొలం ఉందనీ తండ్రి మరణానంతరం తన చిన్నాన్న కొడుకు ఎవ్వరికీ తెలియకుండా అతని పేరు మీద ఆన్లైన్లో మరియు పట్టాదారు పాసు పుస్తకాలు చేయించుకున్నాడని రికార్డులు పరిశీలించి తనకు న్యాయం చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు ను సమర్పించుకున్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో 141 మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్ కు అర్జీలు సమర్పించారు. ఈ సమస్యలన్నీ వితిన్ ఎస్ఎల్ఏ లోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.